**GITAM**
**(DEEMED TO BE UNIVERSITY)**
**(Estd. u/s 3 of the UGC Act, 1956)**
PRO office, B-Block, Rudraram, Patancheru, Sangareddy-502329
**www.gitam.edu**

**Press Release:** Date: 22-12-2018

# సైన్స్‌లో అగ్రగామిగా ఉంటేనే దేశాభివృద్ధి

## గీతం సైన్స్ ఎక్స్‌పో ముగింపు ఉత్సవంలో ప్రోవీసీ ఉద్ఘాటన

మన దేశం అభివృద్ధి చెందాలంటే శాస్త్ర జ్ఞానం (సైన్స్)లో మనం అగ్రగామిగా ఉండాలని గీతం హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ ఎన్.శివప్రసాద్ అన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్‌లో డిసెంబర్ 21-22 తేదీలలో నిర్వహించిన 'ఓపెన్ హౌస్ – సైన్స్ అండ్ టెక్నికల్ ఎక్స్‌పో' ముగింపు ఉత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఆర్యభట వంటివారి కృషి వల్లనే శాస్త్రజ్ఞానంలో మన అగ్రభాగాన నిలిచామని చెప్పారు. విశ్వం అనంతమని మన పూర్వీకులు ఎప్పుడో చెప్పారని, శాస్త్ర పరికరాలు అందుబాటులోని ఆ రోజుల్లో వారు పరిసరాల పరిశీలన ద్వారానే ఇవన్నీ ఊహించి చెప్పగలిగారని ప్రోవీసీ ప్రశంసించారు. అధునాతన పరికరాలు అందుబాటులోకి వచ్చాక ఆ విషయాలనే అంతా ధృవీకరిస్తున్నారని అన్నారు. శాస్త్ర విజ్ఞానం పెరగాలంటే సొంతంగా యోచించి వినూత్న నమూనాలను తయారు చేయాలని ప్రొఫెసర్ శివప్రసాద్ సూచించారు. మంచి నమూనాలను ప్రదర్శించిన, క్విజ్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరచిన వారికి ఆయన బహుమతులను ప్రదానం చేశారు.

ఏదైనా ఒక అంశాన్ని మాటల్లో కాకుండా చేతల్లో చేసి చూపించాలని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జీఏ రామారావు ఉద్బోధించారు. వివిధ పాఠశాలల నుంచి 72 మోడళ్ళు వచ్చాయని, అన్నీ చాలా బాగున్నా, బాగా వివరించగలిగిన వారినే విజేతలుగా ఎంపిక చేసినట్టు తెలిపారు. మొత్తం 322 విభిన్న సైన్స్ మోడల్స్‌ను ప్రదర్శించామన్నారు. దాదాపు 200కు పైగా పాఠశాలలకు చెందిన దాదాపు 5,850 మంది విద్యార్థులు ఈ ప్రదర్శనను తిలకించినట్టు ఆయన చెప్పారు.

బహుమతి గ్రహీతలు:

బెస్ట్ మోడల్స్‌లో ప్రథమ బహుమతి హైదరాబాద్‌లోని ఎంఎస్ క్రియేటివ్ పాఠశాలకు చెందిన ఒమర్‌ఖాన్, కరీంనగర్‌లోని ప్రమిత హైస్కూల్‌కు చెందిన ప్రహర్ష గెలుపొందారు. ద్వితీయ బహుమతిని ఎపిస్టిమో వికాస్ లీడర్‌షిప్ ఇంటర్నేషన్ స్కూల్‌కు చెందిన పి.అగర్వాల్, సంగారెడ్డిలోని బీవీఎం ఉన్నత పాఠశాలకు చెందిన ఆసియానా, జె.శ్రీహర్ష దక్కించుకున్నారు. తృతీయ బహుమతిని రుద్రారంలోని మోడల్ విలేజ్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన అంజుమ్, ఢిల్లీ పబ్లిక్ వరల్డ్ స్కూల్ (డీపీడబ్ల్యూఎస్)కు చెందిన అర్చన ఆషిమ్, తెలంగాణ మోడల్ స్కూల్‌కు చెందిన కె.సంజన గెలుపొందారు. ఇక క్విజ్‌లో సెయింట్ ఆడమ్స్ ఉన్నత పాఠశాల, కరీంనగర్‌కు చెందిన ప్రమిత హైస్కూల్ విద్యార్థులు మొదటి, రెండవ బహుమతులను కైవసం చేసుకున్నారు.

రామానుజం జయంతి

దివంగత గణిశాస్త్ర మేధావి శ్రీ శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలను గీతమ్‌లో ఘనంగా జరుపుకున్నారు. ప్రొఫెసర్ శివప్రసాద్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. 32-33 ఏళ్ళు మాత్రమే జీవించిన ఆయన తరతరాలకు తరగని గణితశాస్త్ర సంపదను ఇచ్చివెళ్ళారని, ఇప్పటికీ కొన్ని ముడివిప్పలేని విషయాలున్నాయని, వారిపై పరిశోధనలు కొనసాగుతూనే ఉన్నట్టు చెప్పారు.

ఈ ముగింపు ఉత్సవంలో గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ ఫార్మశీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జీఎస్ కుమార్, ఎక్స్‌పో సమన్వయకర్త డాక్టర్ జి.రాంబాబు, సహ సమన్వయకర్తలు డాక్టర్ టి.విశ్వం, డాక్టర్ ఉపేంద్ర, డాక్టర్ కటారి తదితరులు పాల్గొన్నారు.

P.R.O.,
GU Hyderabad, 94 94 65 66 77